EDII

Eenadu

July 13, 2022
Andhra Pradesh Ed.

# మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు

**బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే:** పారిశ్రామికవేత్తలుగా మహిళలు ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తామని భారతీయ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (ఈడీఐఐ) డైరెక్టర్ జనరల్ డాక్టర్ సునీల్ శుక్లా ప్రకటించారు. ఆయన మంగళవారం సీఎస్ఆర్ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. గ్రామీణ మహిళల ఉపాధి పథకాలకు పెద్ద పీట వేస్తున్నామని వివరించారు. వారు ఉత్పత్తి చేసే వస్తువులకు మార్కెట్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. సూక్ష్మ, చిన్నతరహా, కుటీర పరిశ్రమలను వారు ఏర్పాటు చేయాలనుకుంటే ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. కొబ్బరి కాయలు, మట్టలు, వక్క, ఉప ఉత్పత్తులతో తయారు చేసే వాటికి విపణి అవకాశాలు దండిగా ఉన్నాయన్నారు. దేశ వ్యాప్తంగా నాలుగేళ్లలో 75 వేల చిన్న తరహా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయగా అందులో 62 శాతం మంది మహిళలు లబ్ధి పొందినట్లు తెలిపారు. ఈడీఐఐ దక్షిణాది ప్రాంతీయ డైరెక్టర్ డాక్టర్ రమణ గుజ్రాల్ మాట్లాడుతూ కోలారు, నెలమంగల, చిక్కబళ్లాపుర, మండ్యలో మహిళలే పరిశ్రమలు స్థాపించి ముందడుగు వేస్తున్నారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో 22 కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



కార్పొరేట్ ప్రతినిధులతో డాక్టర్ సునీల్ శుక్లా, డాక్టర్ రమణ గుజ్రాల్ తదితరులు

...పముఖులు

ముస్లిం యువకుడికి హిందూ బాలిక గుండె దానం